[ఈమధ్య మా క్లబ్బులో కొత్తవాడైన బీమా ఏజెంట్ మెంబర్ అయ్యాడు. అతను చేరినప్పటి నుంచీ బీమా చెయ్యమని అందరినీ బాధ పెట్టే వాడు. ఒకరోజు అడక్క అడక్క గణపతిరావుగారిని జీవిత బీమా చెయ్యమని కోరాడు. ఇది విన్న మేము ఆశ్చర్యపోయాం. గణపతిరావుగారు ఏమంటారా అని కుతూహలంతో ఎదురుచూశాం. ఆయన చుట్ట పీల్చి నెమ్మదిగా వదుల్తూ, "నేను బీమా చేస్తే నా సంగతేమవుతుందో ఎలా చెప్పగలవ్? నీలాగే కొందరివద్ద మా సత్యానికి పట్టిన గతి చెప్తాను" అన్నాడు. కొత్తవాడు కొంచెం అయిష్టంగానే చెప్ప మన్నట్లు ఆయన వంక చూశాడు.]


సత్యం మా ముఖ్య స్నేహితులలో ఒకరయిన 'పాలసీ'తో అదేదో బంగారు పతకం సంపాదిం చాడు. తను జీవితంలో ఏదో సాధించగలిగానను కుని సంతోషించాడు.

అప్పటికి అతని వయస్సు ముప్ఫై సంవత్సరాలు ఉంటుంది. కొంతకాలంనుంచీ తండ్రి వివాహం చేసుకోమని ఒత్తిడి చేస్తున్నా తొందరలేదని తప్పించుకొంటూ వచ్చాడు. 'సువర్ణ పతకం' బహు మతి రావడంతో అతని అభిప్రాయాలు కొన్ని మారాయి. పెళ్ళి చేసుకునే సమయం వచ్చిందను కున్నాడు. బ్రహ్మానందరావుగారు అతనికి సరి య్యైన సంబంధాలు వెతకడం ప్రారంభించాడు. శ్రేయోభిలాషియ్యైన రాజేశ్వరరావుగారు కూడా ఆసక్తి చూపించాడు. ఇది తోసివేయవలసిన విష గలిగేదాకా అప్పు అనుమానం రాక తప్పదు.

బ్రహ్మానందరావుగారు అంతకుముందే ఆయ నతో స్నేహం తగ్గించుకున్నాడు. పెద్ద 'పాలసీ' ఇచ్చాడని అభిమానిస్తున్న సత్యమే ఆయనవద్దకు వెళ్ళడం తగ్గించుకున్నాడు. తగ్గించుకున్నాడే కాని అసలు మానుకోలేకపోయాడు. దానికి రెండు ముఖ్య కారణాలుండేవి. ఒకటి ఏటా కట్టాలి చేయవలసిన ప్రీమియం. రెండవది కొంచెం ప్రత్యేక మయిన కారణం. రాజేశ్వరరావుగారికి వరసకు మేనకోడలయిన ఒక అమ్మాయి ఉండేది. ఆమె పేరు సుమతి. బి. ఏ. చదువుతూ, రాజేశ్వరరావు గారి ఇంట్లోనే ఉండేది. సత్యం మొదట్లో ఆమెను గమనించకపోయినా ఒక రోజు ఆమెను ప్రేమిస్తున్నా

# పులికథ

కోతిముఖులరావు




బ్రహ్మానందరావుగారి రెండవ కొడుకు (అన్నారు గణపతిరావుగారు) తండ్రి వద్దంటున్నా వినకుండా "ఇన్సూరెన్స్ ఏజన్సీ పుచ్చుకుని చేస్తున్న పని మానుకున్నాడు. ఇది ఇరవై రెండు సంవత్సరాల క్రిందిమాట. అప్పటికింకా భీమావ్యాపారం జాతీ యం కాలేదని మీకూ తెలుసు. సరే రెండు మూడు సంవత్సరాలలోనే సత్యం పెద్ద ఏజంటయిపోయాడు. భీమాపులి అనే బిరుదు కూడా సంపాదించాడు.

అతని క్లయింట్సులోకల్లా పెద్దవాడు రాజేశ్వర రావుగారు. ఈయన దక్షిణ భారత దేశంలో పెద్ద జమీందారులలో ఒకడు సత్యం చాకచక్యంవల్ల నైతేనేమి, బ్రహ్మానందరావుగారి పరిచయంవల్ల నైతేనేమి సత్యం ద్వారా తన జీవితాన్ని ఏడు లక్షల ఏభై వేల రూపాయలకు భీమా చేశాడు. సత్యం ఈ యంకాదు. రాజేశ్వరరావుగారు చాలా పెద్దమనిషి. బ్రిటిష్‌వారి సంస్థలకు విరాళాలిచ్చిరావుబహద్దూర్ బిరుదు సంపాదించారు. యుద్ధకాలం గనుక—ఇరవై రెండు సంవత్సరాల క్రితం సత్యం భీమా వ్యాపారం మొదలు పెట్టాడని ఇదివరకే చెప్పాను—'వార్ ఫండ్'కి పెద్ద మొత్తం దానంగా ఇచ్చి 'సర్' బిరుదు కూడా దొరుకుతుందని ఆశించాడు. యుద్ధం తోబాటు 'క్విట్ ఇండియా' ఉద్యమం బలంగాఉన్న సమయం అది. ఆ సమయంలో రాజేశ్వరరావు గారు శాయశక్తులా బ్రిటిష్ ప్రభుత్వానికి తోడ్ప డుతూ జాతీయోద్యమానికి అన్ని విధాలా అడ్డు వచ్చేవాడు. కొంతకాలానికి ఆయనపేరే ఎందరికో కంటకమయిపోయింది. భార్యా బిడ్డలు లేనివారు గాని, ఉంటే వారైనా ఈయన నైఖరిని భరించ నని గ్రహించాడు. ఆమెను కలుసుకొనాలంటే రాజేశ్వరరావుగారి ఇంటికి వెళ్ళక తప్పేదికాదు. అదీ కాక సత్యం పెద్ద జాతీయవాది అనలేము. ఏదో సరిపెట్టుకుని రాజేశ్వరరావుగారిని అవసరం వచ్చి నప్పుడు మాత్రమే చూసేవాడు.


సత్యం ఆమెను గాఢంగా ప్రేమించాడు. ఆమె ఇతన్ని వలచిందాలని మీరడుగుతారు. ఈ ప్రశ్నకి సరి య్యైన సమాధానమివ్వడం కష్టం. సత్యంపైన ఆమెకు అభిమానం లేకపోలేదు. కురూపికాడు. భీమా వ్యాపారంలో కావలసినంత సంపాదించేవాడు. కాని అతను కేవలం ఒక ఇన్సూరెన్స్ ఏజెంటు. ఆస్తిపరుడుగాని లోకుల్ని సంభ్రమాశ్చర్యాలోముంచి యెత్తగల నాయకుడుగాని కాదు.

దీనికితోడు రాజేశ్వరరావుగారి దగ్గిర బంధువైన



హెచ్చు ఇంజనీరింగు జ్ఞానమువల్ల హెచ్చురకము పంకాలు చేయబడుచున్నవి

అదే 'ఓరియంట్' విధానము



ఓరియంట్ పంకా

పేండ్లతరబడి కంటికింపై పనిచేయుటలో ముందంజ

ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లి., కలకత్తా-11

ఆంధ్ర, మైసూరు రాష్ట్రములకు డిస్ట్రిబ్యూటర్లు : "హిందూస్థాన్ డీలర్సు లిమిటెడ్ కెంపగౌడ రోడ్, బెంగుళూరు-9. తంతి : Dealhind, ఫోన్ : 70272.

కేరళ, మద్రాసు రాష్ట్రములకు డిస్ట్రిబ్యూటర్లు : ఓరియంట్ డిస్ట్రిబ్యూటర్లు, శేకాట్స్ బిల్డింగ్, 26, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు-1 తంతి : Orient. ఫోన్: 4744 బాయిదాల పద్ధతిన తీసికొనుటకు క్రిందివారిని సంప్రదించండి :—

మాడరన్ డీలర్సు (పి) లిమిటెడ్, కెంపెగౌడ రోడ్, బెంగుళూరు, ఫోన్: 70272, ఓరియంట్ క్రెడిట్ కార్పొరేషన్, 26, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు. ఫోన్: 4744, సేల్స్ & సర్వీసు, టి. డి. రోడ్, ఎర్నాకులం; ఫోన్ : 425. ట్రేడు ప్రమోటర్సు, గాంధీనగర్, పి. బి. నెం. 373, విజయవాడ-2; ఫోన్: 438; ఆర్. ఎమ్. ఎస్. & కో ప్రయివేట్ లిమిటెడ్, 5, పడమటి గోపురంవీధి, మదుర, ఫోన్: 671; ఆండవర్ ఎలక్ట్రిక్ స్టోర్సు, సేలం; మాడరన్ రేడియో సర్వీసు, కుంబకోణం; స్టార్ ఎలక్ట్రికల్ & జనరల్ బిజినెస్, 2, తూర్పు కార వీధి, తిరునెల్వేలి; హెచ్.ఐ. పర్ఫ్యూమ్స్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్; పయొనీర్ సేల్సు&సర్వీసు కో, 28, గవర్నమెంటు హాస్పిటల్ రోడ్, వేలూరు.



న్నాను. ఆఖరి ప్రార్థన లేమైనాఉంటే చెప్పుకో మన్నాడు.

రాజేశ్వరరావుగారు 'నీ ఇష్ట'మని నిట్టూర్చాడు. కాని తనుపోతే మిగిలే భీమా రాబూకు డబ్బంతా సంజీవరావుపేర వ్రాసినట్లు తెలిపాడు. ఆ డబ్బు సంజీవరావు చేతికివస్తే సుమతితో అతని పెళ్ళి ఖాయమని జ్ఞాపకం చేసుకోమన్నాడు. అంతక్రితమే సుమతి సంజీవరావుతో, ఆస్తిపరుడ్నే వివాహం చేసుకొనపోతున్నట్లు చెప్పిందన్నాడు. సత్యం సందిగ్ధావస్థలో పడ్డాడు. రాజేశ్వరరావుగారి ప్రాణం పోయిన తక్షణం సంజీవరావు విలువ ఎక్కువైపోతుందని గ్రహించాడు. చివరకు 'మీ మాట నేలా నమ్మట' మని అడిగాడు. సంజీవయ్య పేరటా పాలిసీ వ్రాశారని తనకెలా తెలుస్తుంది?

రాజేశ్వరరావుగారు అబద్ధమాడవలసిన అవసరం తనకులేదని నిముక్కున్నాడు. సత్యం అను మతితో లేచి ఖన్పెట్టె తెరిచి తన పాలిసీ చూపాడు. ఆయన చెప్పినదంతా నిజం. సంజీవరావే భీమా ధనానికి నామినేట్ చేస్సాడని తేలింది. సత్యానికేమీ పాలుపోలేదు. సంజీవరావు పేరుకొట్టివెయ్యమని బెదిరించాడుకాని రాజేశ్వరరావుగారు ఎలాగూ చనిపోయే వాడికి భయమేమిటని లొంగలేదు. సత్యానికి ఈ సమస్య నేవిధంగా పరిష్కరించాలో తెలియక చివరకొక నిర్ణయానికి వచ్చాడు. రాజేశ్వరరావుగారికి మరణం శిక్ష వంటిదే. కాని మరణమంటే భయంలేనివాడికి శిక్ష విధించిమాత్రం ప్రయోజనమేమిటి? ఆయన చనిపోతే బాగుపడే వాడు సంజీవరావు ఒక్కడే. అందుకని మరణం వాయిదా వేయటం మంచిదనిపించింది.

అతని నాయకుడి సంగతి ఏమిటాఅని మీరు అడుగుతారు. విప్లవ సంఘాలలో లోపాలు సహించరని మీరు వినిఉంటారు. సత్యం జరిగినదంతా చెప్పదలుచుకోలేదు. అనివార్యాలైన కారణాలవల్ల హత్య వాయిదా పడిందని సర్దివేయవచ్చుననుకున్నాడు. ఆ రాత్రి రాజేశ్వరరావుగారికి ప్రాణాపాయం తప్పింది. సత్యం అతి చాకచక్యంగా తప్పించుకుపోయాడు. నాయకుడికీ, సహచరులకూ నచ్చ చెప్పాడు.

ఆ మర్నాడు పొద్దున రాజేశ్వరరావుగారు భోజనం చేస్తూ ఉండగా హఠాత్తుగా గుండెఆగిపోయి చనిపోయారు. ఆరు నెలలలో సుమతి సంజీవరావుని పెళ్ళి చేసుకుంది.

ఇదంతా ఇరవైఏళ్ళ క్రిందిమాట. సత్యం వాళ్ళ వూరి మునిసిపాలిటీకి ఛైర్మన్‌గా ఉంటున్నాడు. అప్పుడు సంజీవరావు పెట్టిన హోటలు నేడు ఇంత పెద్దదయిందంటే అతని భార్య ప్రోత్సాహమే కారణమని చెప్పాలి.

(గణపతిరావుగారు తమ కథ ముగించి కొత్త చుట్ట వెలిగించారు. పొగ దట్టంగా వదులుతూ ఇంకా ఏదో అనపోయారు కాని కేశవరావు తనకు 'అర్జంటు' పని ఏదో ఉందని లేచి వెళ్ళిపోయాడు.)

★